# గండి పోశమ్మ తల్లి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

**పోలవరం జిల్లా మే 08 ( విజన్ ప్రభ )**
,దేవీ పట్నం: మండలం,పూడి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోందూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన మాతృశ్రీ గండి పోశమ్మ తల్లి ఆలయం పురాతనమైనది. ఈ ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నలుమూలల నుండి దర్శించుకోవటమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో ఉన్న దైవ భక్తులు కూడా దర్శనాన్నికి వస్తున్నారు.. పోలవరం జాతీయ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు రోడ్డుకు అడ్డంగా తవ్వివేయటం లేదా మట్టి గుట్టలు వేయటం చేస్తున్నారంటే దైవభక్తుల మనోభాలను కించపరుస్తున్న సాంకేతికం స్పష్టంగా కనిపిస్తుందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్



చైర్మన్ తెల్లం శేఖర్ఆరోపించారు. ఇప్పటికైనా భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పోలవరం జిల్లా అధికారులు,పోలవరం జాతీయ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు యుద్ధప్రాతిపదికన కర్ణాటక రాష్ట్రంలోని సంగమేశ్వరం ఆలయాన్నికి ఏవిధంగా ప్రత్యామ్నాయంతో నిర్మించారో అదేవిధంగా గండి పోశమ్మ తల్లి ఆలయం నిర్మాణం చేపట్టి నిత్యం భక్తుల దర్శనాలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,సరస్వతి,కారం విష్ణు చైతన్య దొర తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిభిర కార్యక్రమం

**సూర్యాపేట జిల్లా మే 08 ( విజన్ ప్రభ )**
నడిగూడెం :ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 26-5-8 న నడిగూడెం మండలం, రామాపురం, గ్రామంలో పసు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అద్వర్యంలో సమగ్ర పశువైద్య చికిత్స మరియు అవగాహన శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకట రెడ్డి ప్రారంభించడం జరిగింది. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రై తులు పశువైద్య శిబిరాన్ని వినియోగించు కొని మూగ జీవా లకు గర్భకోశ వ్యాధులు రాకుండా చికిత్స చేయించాలి అన్నారు. అలాగే పాల దిగుబడి పెంచుకోవాలని సూచించారు. పాలకు సరైన ధర వచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో" మండల పశువైద్యాది కారిణి అఖిల



మాట్లాడుతూ రైతులకు పాడి పశువులలో ఎద లక్షణాలు గుర్తించడం, కృత్రిమ గర్భధారణ, పశుగ్రాస పెంపకం మరియు వేసవి కాలంలో పశువుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భదారం ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శనలో భాగంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల ను సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ రైతులకు బహుకరణ చేశారు. 75% సబ్సిడీ ద్వారా పశుగ్రాస విత్తనాలను రైతులు అంద చేశారు. 62 పశువులకు చికిత్స చేశారని సంబంధిత వైద్యాది కారిణి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డా॥ యం.రవికుమార్, సిరిపురం పశు వైద్యాధికారి,.సైదులు, గోపాల మిత్ర సూపర్వైజర్, పిచ్చయ్య ఏ ఈ ఓ , సిబ్బంది కరణాకర్రెడ్డి, . సాగేశ్వరావు, ఈ వెంకటరమణ, శ్రీను, గాపాల మిత్రలు, కె. రామక్రిష్ణ, నర్సింహారావు, మహేష్, నరేష్, గోవర్ధన్, తేజ, వీరాంజనేయులు మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలవరం పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతపై గ్రామస్తుల ఆగ్రహం

**ఎంపీడీవోని అడగండి అంటూ ఎంఈఓ దాటవేత**

**సూర్యాపేట జిల్లా మే 08 ( విజన్ ప్రభ )**
అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేత వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న సమయంలో, అధికారుల నిర్లక్ష్యంతో విద్యాసంస్థ ఆస్తులే ధ్వంసం కావడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది..సంబంధిత విద్యాశాఖ అధికారుల అనుమతులు లేకుండానే కేవలం గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానంతో పాఠశాల ప్రహరీ గోడను కూల్చివేయడం ఏ నిబంధనల ప్రకారమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను తొలగించాలంటే ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, ఆ ప్రక్రియను పూర్తిగా పక్కనపెట్టారని ఆరోపిస్తున్నారు… ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీనివాసులను వివరణ కోరగా, ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా "ఏమైనా అడగాలంటే ఎంపీడీవోని అడగండి" అంటూ దాటవేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం బాధ్యత కలిగిన అధికారి ఇలా స్పందించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు..ఇక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా చూసీ చూడనట్లు



వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రహరీ గోడ తొలగిపోవడంతో విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలను అభివృద్ధి చేయాల్సింది పోయి, ప్రభుత్వ ఆస్తులను కూల్చివేయడం వెనుక అసలు కారణమేంటి?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిల్లు ఆమోదించి యేడాది అవుతున్నా కేంద్రం ఇంకా ఎందుకు స్పందించలేదు

**ఆది శ్రీనివాస్ , ప్రభుత్వ విప్**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపాం అని అన్నారు బిల్లు ఆమోదించి యేడాది అవుతున్నా కేంద్రం ఇంకా ఎందుకు స్పందించలేదని బీసీల రిజర్వేషన్ల కోసం చట్టపరమైన అడ్డంకులు లేకుండా కులగణన చేయించారు.. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర నిరసన తెలిపాం అని రేవంత్ రెడ్డి రెడ్డి అయినప్పటికి బీసీ ల ప్రయోజనం కోసం పోరాటం చేశారని అన్నారు బీజేపీ 8 మంది ఎంపీలు బీసీల కోసం ఏం చేశారు..? హైదరాబాద్ కు వస్తున్న ప్రధాని మోదీ మా బీసీ బిడ్డలకు సమాధానం చెప్పాల ని తెలంగాణ విభజన పైన ప్రధాని మోదీ అవహేళన చేసేలా మాట్లాడారని తెలంగాణ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా మోదీ తీరు ఉందని అన్నారు తెలంగాణ పైన బీజేపీ నాయకులు విషం కక్కుతున్నారు. పార్లమెంటులో బీజేపీ ఎంపీ తెలంగాణ ను పాకిస్తాన్ ను పోల్చారు. తెలంగాణ ప్రజలు బీజేపీ ని మళ్లీ జీరో చేస్తార ని తగిన సమయంలో బీజేపీ కి తెలంగాణ ప్రజలు సమాధానం చెబుతారని బీసీ బిడ్డల పక్షాన బీజేపీకి , ప్రధాని మోదీకి కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నాను.. సమాధానం చెప్పారని దేశంలోని అసమానతలపైన రాహుల్ గాంధీ భారత్ యాత్ర చేశారు. కులగణనకు వ్యతిరేకమని పార్లమెంటులో రాజ్ నాథ్ సింగ్ తేల్చి చెప్పాడని గుర్తు చేశారు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయడంతో బెంబేలు ఎత్తిపోయి దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని బీజేపీ చెప్పిందని జనగణనలో కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన ఎందుకు చేయడం లేదు. 34 కాలమ్స్ లో ఎక్కడా బీసీ కుటుంబాల గణన లేదు… అలాంటి కాలమే లేదని తెలిపారు బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? తెలంగాణ ఏర్పాటును అవహేళణ చేసినందుకా..?అని తెలంగాణ ను పాకిస్తాన్ తో ఆ పార్టీ ఎంపీ పోల్చాడు.. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపర్చార ని తెలంగాణ ప్రజలకు బీజేపీ నేతలు




క్షమాపణ చెప్పాలి. దక్షణ భారతదేశంలో ప్రజలు బీజేపీ తిరస్కరించార ని అన్నారు ఉత్తర భారతదేశంలో కూడా బీజేపీకి బుద్ధి చెపుతారు. తెలంగాణ లో బీజేపీ కి స్థానమే లేద ని తెలంగాణ లో , కేంద్రంలో కాంగ్రెస్ గెలుస్తుంది.. డబల్ ఇంజన్ సర్కార్ ఉంటుందని జోస్యం చెప్పారు తెలంగాణకు ఏం ఒరగబెట్టారని బీజేపీ ప్రజలు గెలిపిస్తే ని బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని కుప్పిగంతలు వేసినా, వీధి కొట్లాటలు చేసినా ఇద్దరు కలిసే ఉంటారు..రెండు పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి చేస్తున్నాం.. భద్రాచలం టెంపుల్ కు నిధులు ఇచ్చాం, గోదావరి పుష్కరాలను బ్రహ్మాండంగా చేస్తున్నాం అని అన్నారు మేం అన్ని మతాలను గౌరవిస్తాం.. అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తాం అని మతాలను విడగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చూస్తోందని కరీంనగర్ దోపిడి పైన దర్యాప్తు జరుగుతోంది… పోలీసులు దొంగలను పట్టుకుంటారు. గన్ కల్చర్, డ్రగ్స్ కల్చర్ పైన కఠిన చర్యలు తీసుకుంటాం. అని చెప్పారు తెలంగాణ లో పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారు.. వారికి అందరి మద్దతు అవసరం ఈ పది ప్రశ్నలకు బీజేపీ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు జాతీయ జనాభా గణనలో భాగంగా సమగ్ర కుల గణన చేస్తామని హామీ ఇస్తూ, 2025 ఏప్రిల్ 1న ఢిల్లీలో తీసుకున్న కేంద్ర మంత్రివర్గ నిర్ణయానికి ఏమైంది?అని ఏప్రిల్ 1, 2026 న ం ం డ ి ప్రారంభమయ్యే దేశవ్యాప్త గృహ గణన మొదటి దశలో ఓబీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించడం లేదు? మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ఉప-కోటా ఎందుకు లేదు? అని విమర్శించారు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే, ఏకగ్రీవంగా ఆమోదించబడిన తెలంగాణ అసెంబ్లీ బిల్లును ఆమోదించడాన్ని కేంద్ర ప్రభుత్వం ఏడాదికి పైగా ఎందుకు నిర్లక్ష్యం చేసింది?దేశవ్యాప్తంగా దీజ, ాజ, మరియు ూ రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితిని ఎందుకు తొలగించడం లేదు?అని ప్రశ్నించారు మీ 11 ఏళ్ల పాలనలో, భారతదేశంలోని 80 కోట్ల మంది ఓబీసీ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదని ?80 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో, జనాభాలో దాదాపు 60% ఉన్న ఓబీసీల సంక్షేమానికి కేవలం 2,000 కోట్లు మాత్రమే కేటాయించడం ఎలా సమర్థనీయం?అని ప్రశ్నించారు ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభాకు అనుపాతంగా రిజర్వేషన్లు ఉన్నాయి, అగ్రవర్ణాలకు కూడా 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చారు. అలాంటప్పుడు ఓబీసీల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్లను ఎందుకు పెంచడం లేదు?జనాభా నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు శాసనసభలలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టడం లేద ని మండల్ కమిషన్ సిఫార్సులను ఇప్పటికీ ఎందుకు పూర్తిగా అమలు చేయడం లేదని విమర్శించారు

# కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరం మండల కార్యదర్శి వేపూరి సుధీర్.

**సూర్యాపేట జిల్లా మే 08 (విజన్ ప్రభ )**



నడిగూడెం :మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వెంకన్న మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీ వీణ బిక్షపతి మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్ ఉపేందర్ సురేష్ స్టాలిన్ సురేందర్ తదితరులు నివాళులర్పించారు.

# గొండ్రియల పిఎసిఎస్ చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన నెల్లూరి ఉషారాణి



**సూర్యాపేట జిల్లా మే 08 ( విజన్ ప్రభ )**

అనంతగిరి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కాల పరిమితి పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసినదే. రాష్ట్రంలో పాలకవర్గాల పునరుద్దీకరణ
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పాత పాలకవర్గాలనే నియమిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు చైర్ పర్సన్ గా నెల్లూరి ఉషారాణి, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించనైనది. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మీ అందరి నాయకత్వంలో రైతులకు, గ్రామ అభివృద్ధికి మరింత సేవ చేసి సంఘం మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, డైరెక్టర్లు నాగయ్య, నరసింహారావు, కొండలు, వెంకటప్పయ్య, పూర్ణయ్య, వైస్ సర్పంచి బండ్ల రమేష్, మాజీ ఎంపీటీసీ మన్నెం కృష్ణవేణి హరీష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, తిరుమలరావు, పిఎసిఎస్ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా తాటి మట్టలు రవాణా

**గోకవరం మే 08 . (విజన్ ప్రభ )**
గోకవరం:మండల పరిధిలోని ఎర్రంపాలెం గంగంపాలెం సమీప ప్రాంతం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తాటి చెట్లు రవాణా చేస్తున్నారు వ్యాపారస్తులు. రవాణాకు ఎటువంటి అనుమతులు లేనప్పటికీ ప్రతిరోజు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు . మరోపక్క ఈ కలప



వ్యాపారస్తులే ఏజెన్సీ ప్రాంతం గంగవరం నెల్లిపూడి పరిసరాల ప్రాంతాల నుండి కూడా గోకవరం వైపుకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# బైకు ని కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి

**సూర్యాపేట జిల్లా మే 08 ( విజన్ ప్రభ )**



అనంతగిరి :మండల పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన దుద్దిరికి యల్లయ్య ఏ వెంకట్ తండ్రి శీను వయసు: 26 సంవత్సరాలు వృత్తి: డ్రైవర్ అను అతను తన యొక్క తల్లి ని కోదాడ ఆసుపత్రి నుండి ఇంటికి తీసుకొచ్చుటకు గాను తేదీ 07.05. 2026 రోజున రాత్రి 11:30 గంటల సమయంలో తన ఫల్సర్ బండి నెం. టీఎస్-29 హెచ్ -1858 పై తన ఇంటి సుందరయ్య కాలని, తమ్మర బండ పాలెం వద్ద నుండి బయలుదేరి కోదాడ వెళుతుండగా మార్గమధ్యలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లేసరికి అట్టి సమయంలో ఆ యొక్క ఫంక్షన్ హాల్ నుండి బయటికి వస్తున్న కారు నెం. ఎపి-39 బిఎస్-4999 గల కార్ డ్రైవర్ తన కారుని అతివేగంగా నడుపుకుంటూ దుద్దిరికి యల్లయ్య నడుపుతున్న బండిని ఢీకొట్టగా యల్లయ్య యొక్క తలకి బలమైన రక్త గాయమై అక్కడికక్కడే మృతి చెందినాడు అని యల్లయ్య యొక్క భార్య అయిన దుద్దిరికి భవాని ఫిర్యాదు మేరకు అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

